సూర్య

www.suryaa.com

18వ వసంతంలోకి

నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

శుక్రవారం 13, డిసెంబర్ 2024 పేజీలు - 8


# గ్రూప్-2 పరీక్షకు అన్ని ఏర్పాటు పూర్తి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



సూర్యాపేట (కలెక్టరేట్), మేజర్‌న్యూస్ : గ్రూప్-2 పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు కావల్సిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు నిర్వహించేందుకు 49 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కోదాడ రీజనల్ పరిధిలో 19, సూర్యాపేట రీజనల్ 30 పరీక్ష కేంద్రాలలో మొత్తం 16857 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి ఇన్విజిలేటర్‌లు, శాఖాపరమైన అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించేందుకు, పరీక్ష పత్రాలను తీసుకువెళ్లేందుకు బందోబస్తు, ఎస్కార్ట్లతో తీసుకెళ్లేందుకు ఏర్పాట్లను చేసుకోవాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ విధించనున్నట్లు ఆయన వివరించారు. పరీక్ష నాలుగు దఫాలుగా జరుగుతాయన్నారు. పరీక్ష కేంద్రంలోకి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ సూచనల ప్రకారం అభ్యర్థులు వ్యవహరించాలని, మొబైల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్స్ వస్తువులతో రాకూడదని, పరీక్షలు జరుగు కేంద్రాల వద్ద జిరాక్స్ సెంటర్లను మూసివేయడం జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రాలలో విద్యుత్ సదుపాయం సరిచూసుకోవాలని, టాయిలెట్స్, త్రాగునీరు, అన్ని మౌళిక వసతులు కల్పించాలని సంబంధిత సెంటర్ నిర్వాహకులకు సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిభిరాలు ఏర్పాటు చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. కేంద్రాల వద్ద సానిటేషన్ నిర్వహించాలని, పరీక్షలు జరిగే సమయాలలో అభ్యర్థుల సౌకర్యార్థం బస్సుల సమయాలను మార్చాలని సూచించారు. ఎలాంటి అవసారానికైన టిజిపిఎస్‌ఇ హెల్ప్ లైన్ కాల్ సెంటర్ నెంబర్ 040 67445566, 040 222335566, కంట్రోల్ రూం నెంబర్ 040 24746887, 040 24746888లను సంప్రదించాలని సూచించారు.

# వైభవంగా సాయిబాబా ఆలయ వార్షికోత్సవం




కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలోని శ్రీ శిరిడి సాయిబాబా ఆలయ 30వ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు ఉదయం నుంచి కేక అభిషేకాలు పూజలు జరిపారు. 108 కళాశాలతో భక్తుల చేత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానాన్ని నిర్వహించారు.

# ఇంటర్‌లో 75 శాతం ఉత్తీర్ణత సాధనకు కృషి చేయండి

## - కలెక్టర్ హనుమంతరావు



భువనగిరి, మేజర్‌న్యూస్ : ఇంటర్మీడియట్‌లో 75 శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా కృషి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్‌లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా వైద్య అధికారి మాట్లడుతూ టేలీ మనస్ గురించి వివరించారు. సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ర్యాగింగ్, డ్రగ్స్ మీద అధ్యాపకులకు, ప్రిన్సిపాల్‌కి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. యువత డ్రగ్స్‌కు బానిస కాకుండా ఎలా అవగాహన కల్పించాలో కళాశాల ప్రిన్సిపల్ కు అవగాహన కల్పించారు. టెలి మానస్ ద్వారా విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోను కాకుండా ఉండడానికి టెలిమానస్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో చదువుతున్న మొదటి, రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి మంచి మార్కులు వచ్చే విధంగా ప్రిన్సిపాల్, అధ్యాపకులు కృషి చేయాలని తెలిపారు.మొదటి, రెండవ సంవత్సరంలో చదువుతున్న అన్ని కోర్సుల విద్యార్థులకు టెస్ట్ ల ను నిర్వహించాలని, వాటిలో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థుల ప్రతిభను పర్యవేక్షించాలని తెలిపారు. ఇంటర్ విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలన్నారు. కళాశాలల అధ్యాపకులతో సమావేశాలను నిర్వహించారు.ఇంటర్ చదివే విద్యార్థులకు ప్రిన్సిపల్ లకు అవగాహన కల్పించారు. హాస్టల్స్ చదివే పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉండేలా చూడాలని తెలిపారు.ఈ సమావేశంలో రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్, జిల్లా ఇంటర్మీడియట్, నోడల్ అధికారి రమణి, బీ సీ సంక్షేమ అధికారి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ఎంక్వైరీని పరిశీలించిన కలెక్టర్

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణములో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంక్వయిరీని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారితో మాట్లాడి ఎంక్వయిరీ జరుగుతున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, తాసిల్దార్ వాజిద్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# 108 అంబులెన్స్‌లను ప్రారంభించిన మంత్రి ఉత్తమ్





కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలలో ప్రజలకు ఏదైనా అత్యవసర వైద్యం కోసం ప్రభుత్వం నుండి మంజూరైన నాలుగు అంబులెన్సులను గురువారం కోదాడ క్యాంపు కార్యాలయం వద్ద భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజ నందాలాల్ పవర్, జిల్లా వైద్యాధికారి కోటాచలం, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, పిసిసి మెంబర్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కేఎల్ఎన్ ప్రసాద్,డాక్టర్ బ్రహ్మం దావల్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు. అనంతరం దీపిక అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు.

సూర్య



# ఈ నెల 16 నుండి కోదండ రామాయంలో 'దనుర్మాస ఉత్సవాలు



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః పట్టణంలో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో ఈ నెల 16 నుండి జనవరి 16 వరకు అత్యంత వైభవంగా, సాంప్రదాయబద్ధంగా 'దనుర్మాస ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16 నుండి జవనరి 2వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం తిరుప్పావై సేవాకాలం, జవనరి 3 నుండి 13 వరకు ప్రతిరోజు ఉదయం తిరుప్పావై సేవాకాలం,జనవరి 10న ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తరద్వార దర్శనం, జనవరి 11న కూడార్రై, జవనరి 13న భోగి కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు పూజా కార్యక్రమాల్లో అ'దిక సంఖ్యలో భక్తులు పాల్గొని 'దనుర్మాస ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల నేప'థ్యంలో ఓటర్ల జాబితాపై గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంచార్జి ఎంపిడివో లావణ్య గుర్తింపు పొందిన వివి'ద రాజకీయ పార్టీల మండల అ'ద్య', ప్ర'దాన కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 2024 గ్రామపంచాయతీల వారీగా వార్డుల ఓటర్ల జాబితా, పోలింగ్‌కేంద్రాలపై చర్చించడం జరిగింది. ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలపాలని ఆమె ఆయా రాజకీయ పార్టీల నాయకులను కోరారు. సమావేశంలో రాజకీయ పార్టీల నాయకులు అరుణ్‌కుమార్‌దే శ్‌ముఖ్, పోసన`ోయిన హుస్సేన్,దొంగరి సత్యనారాయణ, అబ్దుల్‌నభీ పాల్గొన్నారు.

## చందేపల్లి పాఠశాల విద్యార్థులకు

# యూనిఫామ్స్ అందజేసిన బొప్పిడి సువర్ణ మల్లారెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ : మోటకొండూర్ మండలం చందేపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్వంత నిధులతో యూనిఫామ్ ( 50 డ్రెస్ లను ) లను కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గణపతి ఆలయ ధర్మకర్త బొప్పిడి సువర్ణ మల్లారెడ్డి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు యూనిఫామ్ లను అందజేయడం చాలా సంతోషంగా ఉందని, పాఠశాలకు ఎలాంటి అవసరాలు ఉన్న తన వంతు సాయం అందజేస్తానని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మన చందేపల్లి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఎం.విజయ, జి.మనీశ్రీ, ప్రైమరీ స్కూల్ మాజీ చైర్మన్ బోట్ల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# వృత్తిపట్ల నిబద్ధతతో పనిచేసి గుర్తింపు తెచ్చుకోవాలి

## చీఫ్ సూపరింటిండెంట్ రమేష్‌బాబు



సూర్యాపేట, మేజర్‌న్యూస్ ః ప్రభుత్వం ద్వారా నూతనంగా నియామకమైన నీటి పారుదల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వృత్తిపట్ల బాధ్యతగా ఉంటూ నిబద్ధతతో పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని నీటిపారుదల శాఖ చీఫ్ సూపరింటిండెంట్ వి రమేష్ బాబు అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక ఎస్ఇ కార్యాలయంలో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2024 బ్యాచ్ పరిచయ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలియని విషయాలు ఏమైనా ఉంటే సీనియర్లు, ఉన్నతాధికారులను సంప్రదించి తెలుసుకోవచ్చని ఎలాంటి భయాందోళనలు లేకుండా ఉద్యోగం చేయాలన్నారు. అనంతరం నూతనంగా ఉద్యోగాలకు ఎంపికైన ఎఈఈలకు శుభాకాంక్షలు తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోనె శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సూపరింటిండెంట్ ఇంజనీర్ శివ ధరంతేజ్, డిప్యూటి చీఫ్ ఇంజనీర్ ప్రేమచంద్, డిప్యూటి సూపరింటిండెంట్ ఇంజనీర్ వెంకటరమణ, లక్ష్మారెడ్డి, సత్యనారాయణ, కొమ్ముస్వామి, సత్యనారాయణ, భూక్యా పాండునాయక్, డి మల్సూర్, ఓవి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో పొంతనలేని మాటలు



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుల్లో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాటలు ఒకరికి ఒకరికి పొంతన లేకుండా ఉన్నాయని,ఎలాంటి రాజకీయ జోక్యం లే కుండా ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపులు చేయగలిగే శక్తి ఉన్నదా అని బిఆర్ఎస్ నాయకులు రాపోలు నవీన్‌కుమార్ ఎద్దేవా చేశారు.గురువారం పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుపై నిర్వహించిన సర్వేను పరిశీలించి ఆయన మాట్లాడుతూ ఖాళీస్థలం, అంగ వైకల్యం,తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాల్గొన్న వారికి ముందుగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలన్నారు. తెల్లరేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం పంపిణీపై ఆశాఖ మంత్రి స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. ప్రజాపాలనగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం దాగా పాలనగా మారిందని ఆయన అన్నారు.కార్యక్రమంలో బిఆర్ఎస్‌కెవి మండల అ'ద్యꀲుడు కనకరాజుల రాం'బు, ఇంజమూరి రాజేష్,కుర్రి రమేష్ పాల్గొన్నారు.

# రాజకీయ ఒత్తిళ్లకు తల్లోగిన అధికారులు

## మెరిట్ లిస్ట్‌లో ఉన్న యువతులకు తీవ్ర అన్యాయం

## అనార్హులకు ఉద్యోగం కేటాయింపు

## మోడల్ స్కూల్ కేర్‌టేకర్ ఉద్యోగంలో అవకతవకలు

సంస్థాన్ నారాయణపురం.మేజర్ న్యూస్ః రాజకీయ వ్యక్తులకు తల్లోగిమెరిట్ లిస్ట్‌లో ఉన్న తమకు తీవ్ర అన్యాయం చేశారని మండలకేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయం వద్ద నిరుద్యోగ యువతుల ఆందోళన చేపట్టారు. నిరుద్యోగ యువతులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రాలంలోని మోడల్ స్కూల్, కస్తూర్భి గాంధీ స్కూళ్లలో జౌట్ సోర్సింగ్ పద్ధతిలో కేర్ టేకర్,హెడ్ కుక్, అసిస్టెంట్ కుక్ ఉద్యోగాలకు అక్టోబర్ 8వ తేదిన దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. అక్టోబర్ 23 తేదిన 1.3 ప్రకారం కేర్ టేకర్, హెడ్ కుక్, అసిస్టెంట్ కుక్ అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తామని పిలిపించి పై అధికారులు రాలేదని చెప్పి మళ్ళీ రెండు రోజుల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని




ఎంఈవొ శ్రీనివాస్ తెలిపారు. మెరిట్ ప్రకారం ఈ రోజు పిలిచిన వారికే ఉద్యోగ అవకాశం కల్పిస్తామని అభ్యర్థులకు ఎంఈవో హామి ఇచ్చి పంపించారని తెలిపారు. రెండు నెలల నుండి అభ్యర్థులు కార్యాలయం చూట్టు తిరుగుతున్న ఎంఈవో పోంతన లేని సమధానాలు చెబుతున్నారని నిరుద్యోగ యువతులు వాపోయారు. కేర్ టేకర్, హెడ్ కుక్, అసిస్టెంట్ కుక్ ఉద్యోగాలకు ఎంపికైన వారికి కేజీబీవి ఎస్‌వో శివరంజిని ఫోన్ చేసి గురువారం ఉద్యోగాల్లో జాయిన్ కావాలని తెలపారు. గతంలో కేర్‌టేకర్ ఉద్యోగం కోసం ఇంటర్వ్యు పిలించి వారిని కాకుండా వేరే వ్యక్తలకు ఉద్యోగం కేటాయించారని నిరుద్యోగ యువతులు ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకుల పలుకుబడితో మాకు రావాల్సిన ఉద్యోగాన్ని అనర్హులకు ఇచ్చారని వాపోయారు. మాకు న్యాయం జరిగేంత వరకు పోరాటాన్ని అపమని బీష్మించి కుర్చున్నారు. ఈ విషయం పై ఎంఈవో శ్రీనివాస్ వివరణ కోరగా ముగ్గురిని ఇంటర్వ్యుకి పిలిచింది నిజమే. ఫైనల్ లిస్టును డీఈవో కార్యాలయానికి పంపించాం అని ఎంపిక విషయం నాకు తెలియదు అని సమాధానం ఇచ్చారు. ఎంఈవో చెప్పే సమాదానం చూస్తే రాజకీయ ఒత్తిడితో ఎంపిక చేసినట్లు తెలుస్తుంది.

# దమ్ము చక్రాలతో రోడ్లపైకి వస్తే చర్యలు తప్పవు

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : రైతులు దమ్ము చక్రాలతో రోడ్లపైకి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ హెచ్చరించారు. గురువారం కల్మలచెరువు గరిడేపల్లి రహదారిపై దమ్ము చక్రంతో వస్తున్న రైతులకు ఆయన అవగాహన కల్పించారు. దమ్ము చక్రాలతో రోడ్లపైకి రావడం వల్ల రోడ్లు దెబ్బతింటున్నాయని, రైతులకు అవగాహన లేక రోజూ పొలాలకు దమ్ము చక్రాలు తగిలించుకొని ట్రా క్టర్‌పై వెళ్తుండడంతో రోడ్లు ధ్వంసమవుతున్నాయన్నారు. గరిడేపల్లి మండలంలో రైతుల కోసం నూతనంగా నిర్మించిన కల్మలచెరువు, గరిడేపల్లి మరియు కుతుబ్ షా పురం వెలిదండ మరియు ఇతర రహదారులలో దమ్ము చక్రాలతో తిరగడం వల్ల రోడ్డు దెబ్బతింటుందని, కోట్ల రూపాయలతో ప్రభుత్వం నిర్మించిన రోడ్లు దెబ్బతింటాయని ఇకనైనా రైతులు దమ్ము చక్రాలతో రోడ్లపైకి రావడం తగ్గించాలని లేకపోతే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# ముసాయిదా ఓటర్ జాబితాలో తప్పులు లేకుండా చూసుకోవాలి

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : ముసాయిదా ఓటర్ జాబితాలో తప్పులు, డబల్ ఎంట్రీ లేకుండా చూసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ శ్యాంసుందర్ ప్రసాద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారము మండలంలో అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులు, కార్యదర్శులతో పోలింగ్ స్టేషన్స్ జాబితా తయారీ నవీకరణ పై చర్చించుటకు నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల కోసం ఉపయోగించే పోలింగ్ స్టేషన్ పై సలహాలు సూచనలు అభ్యంతరాలు ఉంటే తెలపాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో సరోజ, యం పి ఓ హరిసింగ్, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు కేసరి నాగయ్య, టిఆర్ఎస్ నాయకులు చామకూరి అంజి, పలు పార్టీ ల నాయకులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారుల అండతోనే అక్రమ నిర్మాణాలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజక పరిధిలోని పలు డివిజన్ పరిధిలలో అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి. నియం త్రించాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు అందినకాడికి దండుకుంటూ నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారు. అక్రమ నిర్మాణంపై ఒక పక్క పేపర్‌లో వార్త కథనాలు వస్తుంటే మరోపక్క అధికారుల అండతోనే నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు కళ్ళ ముందే ప్రభుత్వ పరిమితులను మించి బహుళ అంతస్తులు వెలుస్తున్నాయి. లోపాదికారులుగా అధికారులు ప్రజా ప్రతినిధులతో కుమ్మక్కై నాకింత, నీకింత అనే ధోరణిలో వ్యవహరిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. కొంతమంది ఒకటి, రెండు అంతస్తులకు అనుమతులు తీసుకొని అనధికారంగా అదనపు అంతస్తులు నిర్మిస్తున్నారని సికింద్రాబాద్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ కి ఫిర్యాదు చేస్తే అధికారిని మాత్రం ఇవన్నీ నాదాకా ఏంటని ఫిర్యాదుదారులను ఎదురుగా ప్రశ్నిస్తున్నారు. మాకు ప్రజాప్రతినిధులు అడ్డు వస్తున్నారని, ఒక టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రజల ఫిర్యాదులపై చర్యలు తీసుకోకుండా ప్రజా ప్రతినిధులకు కొమ్ము కాస్తున్నారు. మెయిన్ రోడ్డు పక్కనే పరిమితులను మించి నిర్మాణం, పై స్థానికులు ఫిర్యాదులు చేస్తే అధికారులు ఎటువంటి చర్యలు ఇప్పటి వరకు తీసుకోలేదు. పై నుండి వీటికి ప్రజా ప్రతినిధుల అండలు ఉన్నవని ఒక ఉన్నతాధికారి చెప్పడం హాస్యాస్పదం. ఇప్పటికైనా జీహెచ్ఎంసి కమీషనర్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు దారులు, స్థానికులు, బస్తీవాసులు కోరుతున్నారు. వీటిపై త్వరలోనే ప్రజావాణిలో ఫిర్యాదు చేయనున్నామని తెలిపారు.

## ఘనంగా సుదర్శన్ ముదిరాజ్ పుట్టిన రోజు వేడుకలు



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : బీజేపీ ఓబీసీ మోర్చా కార్యదర్శి గోనెల సుదర్శన్ ముదిరాజ్ పుట్టిన రోజు వేడుకలు కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని తన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు బీజేపీ నాయకులు నార్లపురం శ్రీనివాసరావు, వెంకటరెడ్డి, పూజారామ్, బలరాం, పిల్లి అశోక్, అల్లాపూర్ డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# 'గీతాంజలి' సందడి...



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : గీతాంజలి ఒలంపియాడ్ స్కూల్(ప్రైమరీ,మదీనాగూడ) 13వ వార్షికోత్సవం రవీంద్రభారతిలో చిన్నారి బాలల ఆటపాటలతో సందడిగా జరిగింది. టీచర్లుకూడా డ్యాన్స్ చేసి సందడి చేసారు. గీతాన్‌మోల్-ఏ జర్నీ త్రూ డ్యాన్స్ శీర్షికన ఈ వేడుకలు జరిగాయి.ఏబీ భూషణ్(పెన్నార్ (గ్రూప్ అడ్వైజర్).పి.శ్రీనివాస్‌రావు(ఛైర్మెన్ గీతాంజలి (గ్రూప్ ఆఫ్ స్కూల్స్) ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.

# కామ్రేడ్ సోమ రాజన్నకు ఘన నివాళి



మియాపూర్,మేజర్ న్యూస్ : ఎంసీపీ ఐ (యూ )గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో అమరజీవి కామ్రేడ్ సోమ రాజన్న, అమరవీరుడు కామ్రేడ్ గోనె చేరాలు వర్థంతి సందర్భంగా గురువారం స్టాలిన్ నగర్ వారి చిత్రపటాలకు పార్టీ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు తాండ్ర కళావతి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. మైదం శెట్టి రమేష్ మాట్లాడుతూ కామ్రేడ్ సోమ రాజన్న ఎం సిపిఐ (యు )ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా కేంద్ర కమిటీ సభ్యులుగా అఖిల భారత వ్యవసాయ కార్మిక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంతో వర్గ స్ఫూర్తితో కష్టజీవుల పక్షాన సమరశీల పోరాటాల నిర్మించిన కష్టజీవుల కదలితరంగా పీడితపక్షాన రాజీ లేని పోరాటాల నిర్మించిన నేత కామ్రేడ్ సోమరాజన్న అని అన్నారు. కామ్రేడ్ సోమరాజన్న ప్రజలపై ఎలాంటి దోపిడి పీడనాలు సాగకుండా ప్రజాసంఘాల నిర్మాణం చేసి రైతు,గీత, గిరిజన, యువజన, విద్యార్థి మహిళా పోరాటాలకు అండగా నిలిచిన చైతన్య ప్రదాత కామ్రేడ్ సోమరాజన్న, అవినీతి, లంచగొండితనం, అక్రమ డిపాజిట్లు పెట్టిన ప్రజలను పట్టి పీడించే ప్రజా కంఠకులను సింహ స్వప్నము గా నిలిచిన ధీరశాలి గొప్ప పోరాట యోధుడని తెలిపారు. ఈ కార్యక్రమంలోఎంసీపీ ఐ (యు ) గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు తాండ్ర కళావతి, ఇస్లావత్ దశరథ్ నాయక్, కమిటీ సభ్యులు పి భాగ్యమ్మ, ఎం రాణి, తుడుం పుష్పలత, స్థానిక సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా గురుస్వామి ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ జన్మదిన వేడుకలు

▶▶ సతీష్‌గౌడ్ గురు స్వామికి పుష్పాభిషేకం చేసిన శివ స్వాములు ▶▶ ముద్దగౌని నేతృత్వంలో ఇరుముడితో శ్రీ శైలం యాత్రకు బయలు దేరిన శివస్వాములు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్:ఆధ్యాత్మిక చింతనతో మానసిక, శారీరక ఆరోగ్యం చేకూరుతుందని, నిత్యం దైవారాధన చేయడం ద్వారా మంచి సమాజ నిర్మాణంలో భాగస్వాములం కావాల్సిన అవసరం ఉందని శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షులు, గురు స్వామి ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. కార్తీక మాసంలో 41 రోజులు దైవ సన్నిధిలో గడిపి నిష్ఠతో పూజ చేసిన ఆయురారోగ్యాలతో పాటు దైవానుగ్రహం చేకూరుతుందన్నారు. శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షులు, గురు స్వామి ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ నేతృత్వంలో 50 మంది భక్తులు శివ మాలలు ధరించి 41 రోజులు నిష్ఠతో పూజలు చేసిన అనంతరం గురువారం ఇరుముడి ధరించి శ్రీ శైలం యాత్రకు బయలు దేరి వెళ్లారు. మొదట సాహెబ్‌నగర్‌లోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన స్వాములు, ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ పుట్టిన రోజును పురస్కరించుకొని స్వామికి పుష్పాభిషేకం చేసి తమ గురు భక్తిని చాటుకున్నారు. తనపై అభిమానంతో స్వామి మాల ధరించి నష్టతో పూజలు చేయడంతో పాటు తన పుట్టిన రోజు సందర్భంగా తనకు పుష్పాభిషేకం చేయడం సంతోషదాయకంగా ఉందని ఇదంతా దైవానుగ్రహంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా సతీష్‌కుమార్‌గౌడ్ తెలిపారు.



## పదవీ విరమణ భద్రత కోసం పిల్లలపై ఆధారపడే ప్రమాదం



హైదరాబాద్, మేజర్ న్యూస్: పిల్లలు పెద్దయ్యాక తల్లిదండ్రులను చూసుకుంటారనే ఆలోచనపై చాలా కాలంగా సమాజ నిర్మాణం ఆధారపడి ఉంది. ఈ సాంస్కృతిక కట్టుబాటు భారతీయ సామాజిక-సాంస్కృతిక పద్ధతులలో రుజువు చేయబడింది. ఇక్కడ తల్లిదండ్రులు పిల్లలను పెంచడానికి వారి వనరులన్నింటినీ వినియోగిస్తారు. ముఖ్యంగా వారి వృద్ధాప్యంలో పిల్లలు తమను చూసుకుంటారనే నమ్మకంతో. పదవీ విరమణ చేశారు. అయినప్పటికీ, మారుతున్న కాలం, పెరుగుతున్న ద్రవ్యోల్బణం అభివృద్ధి చెందుతున్న సామాజిక గతిశీలత ఈ పురాతన అభ్యాసాన్ని సవాలు చేస్తున్నాయి. పదవీ విరమణ భద్రత కోసం పిల్లలపై మాత్రమే ఆధారపడటం ఇకపై ఆచరణ సాధ్యం కాదని, దీనివల్ల ప్రజలు తమ ఉద్యోగ ప్రారంభ దశల నుండే పదవీ విరమణ ప్రణాళిక బాధ్యతలను చేపట్టాల్సిన అవసరం ఉందని, గౌరబ్ పారిజా, హెడ్- సేల్స్, మార్కెటింగ్ బంధన్ ఏ ఎం సి తెలిపారు. అనేక తరాలు కలిసి జీవించే సంప్రదాయ భారతీయ ఉమ్మడి కుటుంబ నిర్మాణాన్ని స్థిరంగా భర్తీ చేస్తూ, యువ తరం మారుతున్న ఆకాంక్షలతో పాటు పెరిగిన పట్టణీకరణ వంటి కారణాల ఫలితంగా ఈ పరివర్తన ఏర్పడింది. అందువల్ల, పిల్లలు వారి వృద్ధాప్యంలో తల్లిదండ్రులకు అందించాలనే సాంప్రదాయ భావన క్రమంగా దాదాపు అసాధ్యంగా మారుతోంది. అంతేకాకుండా, పెరుగుతున్న జీవన వ్యయాలు, విద్య ఖర్చులు మరియు వారి స్వంత భవిష్యత్తు కోసం పొదుపు చేయవలసిన అవసరంతో యువ తరంపై ఆర్థిక ఒత్తిళ్లు పెరుగుతున్నాయి. ఇలాంటి పరిస్థితులలో తల్లిదండ్రులకు మద్దతు ఇచ్చే ఆర్థిక బాధ్యతను పిల్లలపై ఉంచడం వల్ల కుటుంబ సంబంధాలపై అనవసరమైన ఒత్తిడి దారితీస్తుందని ఆయన చెప్పారు. ఈ అభివృద్ధి చెందుతున్న కుటుంబ డైనమిక్ క్రియాశీల పదవీ విరమణ ప్రణాళిక యొక్క క్లిష్టమైన అవసరాన్ని నొక్కి చెబుతుంది. పిల్లలపై ఆధారపడి కాకుండా, పదవీ విరమణకు మించిన సూక్ష్మమైన ఆర్థిక భద్రతను నిర్ధారించడానికి మ్యూచువల్ ఫండ్స్ ప్రొఫెషనల్ అసెట్ మేనేజ్‌మెంట్ సేవలు వంటి విభిన్న పెట్టుబడి ఎంపికలను అన్వేషించడం ద్వారా వ్యక్తులు వారి ఆర్థిక భవిష్యత్తుకు బాధ్యత వహించాలి.ఈ విధానం ఒకరి భవిష్యత్తును సురక్షితం చేయడమే కాకుండా పిల్లలపై ఒత్తిడిని దూరం చేస్తుంది. మంచి పదవీ విరమణ కిట్టిని అభివృద్ధి చేయడంలో చాలా ఉపయోగకరంగా ఉండే అనేక పెట్టుబడి సాధనాలు ఉన్నాయని అర్థం చేసుకోవాలి. అందువల్ల, పటిష్టమైన ఫైనాన్షియల్ కార్పస్‌ను నిర్మించడానికి వివిధ ఆర్థిక సాధనాల్లో పెట్టుబడి పెట్టడం, ఈ దిశగా నిపుణులైన అసెట్ మేనేజ్‌మెంట్ సేవలను కోరడం ద్వారా ప్రజలు తమ పిల్లలతో సంబంధాలను బెడిసికొట్టకుండా, రిటైర్‌మెంట్ అనంతర జీవితాన్ని సురక్షితంగా ఆర్థికంగా సురక్షితమైనదిగా పొందడంలో ప్రజలకు సహాయపడగలరు. లేదా అదనపు బాధ్యతలతో వారిపై భారం మోపడం అని పారిజా అన్నారు.

# ఘనంగా..అయ్యప్ప మహా పడిపూజ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని యాదవ నగర్ లో కన్నెస్వాములు (శ్రీరాములు యాదవ్, మల్లి కార్జున యాదవ్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి అభిషేకాలు ప్రత్యేక పూజలు చేశారు. స్వామియే శరణం అయ్యప్ప...శరణు శరణు అంటూ స్వాముల శరణు ఘోషలతో ఆ ప్రాంతం మార్మోగింది.ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి, డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ లు హాజరై నారు. స్వామి వారి ప్రత్యేక పూజలలో పాల్గొని ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు ఆలపించిన అయ్యప్ప భక్తి గీతాలు ఆకట్టుకున్నాయి. అనంతరం భక్తుల కు అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత మేకల రాము యాదవ్ తో పాటు, అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య



# అంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి సహిత సంతోషిమాత దేవాలయంలో నూతన ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు బోనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఆలయలో అంజనేయ పున:యంత్ర, విగ్రహ, శిఖర, ధ్వజ పరివార దేవత ప్రతిష్ట కార్యక్రమాల్లో ప్రత్యేక ప్రత్యేక పూజలు నిర్వహించినారు. సంతోషిమాత భువనగిరి ప్రజలను సుఖశాంతులతో చూడాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో భువనగిరికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రచురణ పై అభ్యంతరాల సమావేశం ఏర్పాటు





నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం అన్ని రాజకీయ పార్టీల అధ్యక్ష కార్యదర్శులతో రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నేపద్యంలో గ్రామ పంచాయితీల వారిగా పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా ప్రచురణ పై అభ్యంతరాల సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో సునీత తెలిపారు. ఈ సందర్భంగా అన్ని పార్టీలకు చెందిన అధ్యక్ష కార్యదర్శులు జాబితాలను పరిశీలించి చూశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శశికళ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బంటు బద్రి,సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి తోట్ల ప్రభాకర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి,అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళాభివృద్ధికి చేయూతనిస్తున్న కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం

## మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి

నూతనకల్, మేజర్‌న్యూస్ : మహిళా అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం చేయూతనిస్తుందని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి లు అన్నారు.గురువారం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాలలోని మహిళలకు పెరటి కోళ్ల పెంపకం కు సంబంధించి కోడి పిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద మహిళలకు ప్రజా ప్రభుత్వం



వడ్డీ లేని రుణాలు ఇచ్చి ఆ రుణాల ద్వారా మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. కుటుంబంలోని సభ్యులు పౌష్టికాహార లోపం లేకుండా బలవర్ధకమైన ఆహారం తీసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.మండలంలో మొత్తముగా 75 మంది మహిళలకు 1500 కోడి పిల్లలను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీత,పశు వైద్యాధికారి రవి,ఏపిఎం రమణాకర్,సీసీ లు,వివోఏలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ ప్రభుత్వ ఆస్పత్రి

# 100 పడకల నిర్మాణ పనులు చేపట్టాలని నిరసన



కోదాడ, మేజర్‌న్యూస్ : టిఆర్ఎస్ ప్రభుత్వం 100 పడకల ఆసుపత్రి కోసం 29 కోట్లు మంజూరు చేస్తే ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తామే చేసినట్టు ముగ్గురు మంత్రులు ఆర్భాటంగా శిలాఫలకం వేసి ఇప్పటివరకు ప్రారంభించకపోవడం పట్ల టిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు బెజవాడ శ్రవణ్, కౌన్సిలర్ శిరీష కార్యకర్తలతో కలిసి గురువారం శిలాఫలకం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ పరిసర ప్రాంతాల నుంచి నిత్యం వందలాది మంది నిరుపేద రోగులు దవాఖానాకు వైద్య పరీక్షలు నిమిత్తం వస్తుంటారని అయితే 16 మంది వైద్యులు విధులు నిర్వహించాల్సి ఉండగా ముగ్గురే సేవలందించడం శోచనీయమన్నారు. ప్రసూతి వైద్యురాలు లేక నిరుపేద కుటుంబాలకు చెందిన మహిళలు వేలాది రూపాయలు వెచ్చించి ప్రైవేటు దవఖానాలకు అప్పులు చేసివెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్య మంత్రి కేసీఆర్ గతంలో ఆడపిల్ల జన్మిస్తే 11,000 మగ పిల్లగాడికి 10000 చొప్పు న ఆర్థిక సాయం అందించారని, కెసిఆర్ కిట్టు కూడా అందించారని అయితే ఇప్పు డు కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పథకాలను నిలిపివేసిందన్నారు. గత ప్రభుత్వ హయాం లో నెలసరి 50 మంది ప్రసూతి సంఖ్య ఉండగా నేడు ఐదుకు దిగజారింది అన్నారు. ప్రభుత్వానికి ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని వారం రోజుల్లోగా ప్రసూతి వైద్యురాలిని ఇతర వైద్యులను భర్తీ చేయకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు. ఈ నిరసనలో కుడుముల రవి కుమార్, శిరీష, శ్రీను, ప్రతిమ, వేణు, ఉపేందర్, తరుణ్, నాని, బోసు బాబు, సతీష్ పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి అంతం అందరి బాధ్యత

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ ః క్షయ వ్యాధి అంతం అందరి బాధ్యత అని హెల్త్ సూపర్‌వైజర్ భూతరాజు సైదులు అన్నారు. మండల పరిధిలోని అనాజీపురం గ్రామంలో గురువారం నిర్వహించిన క్యాంపులో 12 మంది అనుమానితుల నుండి తెమడ నమూనాలు సేకరించి వాటిని పరీక్ష నిమిత్తం పంపడం జరిగినట్లు తెలిపారు. క్యాంపును ఉద్దేశించి మాట్లాడుతూ రెండు వారాలుగా ఎడతెరిపిలేని దగ్గు తెమడ, రక్తంతో కూడిన తెమడ, చాతి నొప్పి, సాయంత్రం పూట జ్వరం రావడం, రాత్రి సమయంలో నిద్రలో చెమట పట్టడం మొదలగు లక్షణాలు ఉంటే ఆరోగ్య సిబ్బందిని కలిసి తెమడ పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. క్షయ వ్యాధి నిర్ధారణమైన వారికి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని, మందులు క్రమం తప్పకుండా వాడినట్లయితే వ్యాధి తొందరగా నయం అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటి హెల్త్ ప్రొవైడర్ అనూష, ల్యాబ్ టెక్నిషియన్ రాజు, హెల్త్ అసిస్టెంట్ రమేష్, ఏఎన్ఎం ధనమ్మ, ఆశాలు సైదమ్మ, గోవర్ధనమ్మ, సైదమ్మ, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీలలో ఒకటైన

# గృహలక్ష్మి ప్రభుత్వం మొబైల్ యాప్



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం పిట్టలగూడెం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీలలో ఒకటైన గృహాలక్ష్మి (ఇందిరమ్మ ఇళ్ళు)పథకానికి ప్రజా పాలనలో ధరఖాస్తు చేసుకున్నవారి వివరాలను పరిశీలిస్తున్న కార్యదర్శి జగదీశ్, వారు నివసిస్తున్న గృహ నివాస స్థితిగతులు తెలుసుకుంటారు. కావున మీరు ఇళ్ళు కట్టాల్సిన ఖాళీ స్థలం యొక్క డాక్యుమెంట్ (సాధా బైనామా) పేపర్స్ కచ్చితంగా చూపించాలి కార్యదర్శి ప్రభుత్వ మొబైల్ యాప్ లో వివరాలను అప్ లోడ్ చేయడం జరుగుతుంది.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాధితులకు ఆర్థిక సహాయం



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామ పరిధిలోని బుడిగ జంగాల కాలనీకి చెందిన కడవంచి సాయమ్మ, గంగమ్మ, పర్వతం లక్ష్మమ్మ ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలి మూడు ఇళ్లు దగ్ధం కావడంతో వారిని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు పరామర్శించి, నిత్యావసర సరుకులను, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడతలోనే బాధిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లులు వచ్చేటట్లు చూస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ బాధిత కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణ ప్రవీణ్‌రెడ్డి, బిక్షం రెడ్డి, గద్దల నాగరాజు, విద్యాసాగర్, శ్రావ్య సుధీర్, నాయకులు పాల్గొన్నారు.

# ఆలయంలో విశేష పూజలు



యాదగిరి కొండ, మేజర్ న్యూస్ : యాదగిరి గుట్ట పుణ్య క్షేత్రంలో గురువారం నిత్య ఆరాధనలు శాస్త్రయుక్తంగా సాగాయి. హరిహరులను ఆరాధిస్తూ మొక్కులు చేపట్టారు. వేకువజామున సుప్రభాతం చేసి అర్చకులు హారతి నివేదించారు. ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. వేదమంత్రాలతో ఆలయంలో సుదర్శన నారసింహ హెూమం చేపట్టారు. విశ్వక్సేన ఆరాధనతో నారసింహ కళ్యాణం చేశారు. చరమూర్తుల మందిరంలో రామలింగేశ్వర స్వామిని కొలుస్తూ అభిషేకం చేశారు. పాత గుట్టలో నిత్యారాధనలు కల్యాణోత్సవ పర్వాలు జరిగాయి.

# తొలి ప్రయత్నంలోనే ఏవోగా సాయి ప్రశాంత్



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : తొలి ప్రయత్నంలోనే ఏవో (వ్యవసాయ అధికారి)గా పెరికపల్లి గ్రామానికి చెందిన శిరం శెట్టి సాయి ప్రశాంత్ ఎంపిక అయ్యారు. ప్రస్తుతం మంచిర్యాల జిల్లాలోని కన్నేపల్లి మండల వ్యవసాయ అధికారిగా విధుల లో చేరినారు. ప్రాథమిక విద్య పెరిక పల్లి, ఉన్నత విద్య సైదాపూర్, ఏజీబీఎస్సీ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం హైదరాబాద్, ఏజీఎంఎస్సి నేషనల్ డైరీ రీసెర్చ్ ఇనిస్ట్యూట్ హర్యానాలోని కర్నాల్‌లో పూర్తి చేసి ప్రభుత్వ వ్యవసాయ నోటిఫికేషన్ విడుదల కావడంతో దరఖాస్తు చేసి వివిధ ప్రక్రియలలో పాల్గొని తేదీ07/10/2024న విడుదలైన రిజల్ట్‌లో విజయం పొందినారు. దీనితో తనకు చదువు చెప్పిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెప్పింది చేస్తాడు, చేసేది చెప్తాడు

## నియోజకవర్గస్థాయి బిజెపి బహిరంగ సభలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చెప్పింది చేస్తాడు చేసేది చెప్తాడని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలకు వ్యతిరేకంగా మండల కేంద్రంలో నిర్వహించిన బిజెపి నియోజకవర్గస్థాయి బహిరంగ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడినారు. మోడీ ప్రభుత్వం రైతులకు ప్రతి సంవత్సరం 6000 ఇస్తానని ఇస్తున్నారని, ఉచితంగా రేషన్ బియ్యం ఇస్తున్నారని, ఉపాధి హామీ పనుల కు నిధులు ఇస్తున్నారని, గ్రామ పంచాయతీలకు నిధులు కల్పిస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు 6 అబద్ధపు హామీలు 66 మోసపూరితపు మాటలు 420 కథలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలని మోసపుచ్చినారని అని అన్నారు. రైతులకు రైతుబంధు ఇవ్వలేదని, మహిళలకు ఇస్తానన్న 2500 ఇవ్వలేదని, తులం బంగారం ఇవ్వలేదని, రుణమాఫీ పూర్తి చేయలేదని, అదేవిధంగా తుంగతుర్తిలో వెలుగు పల్లి మానాపురం రోడ్డుని ఇద్దరు ఎమ్మెల్యేలు శంకుస్థాపన చేసినప్పటికీ ఇంతవరకు పూర్తి చేయలేదని, వంద పడకల ఆసుపత్రి నిర్మాణము పూర్తి చేయలేదని, రుద్రమ చెరువుని రిజర్వాయర్ చేయలేదని, తుంగతుర్తి లో డిగ్రీ కాలేజీ కల్పించలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కడియం రామచంద్రయ్య, బిజెపి రాష్ట్ర నాయకులు సంకినేని రవీందర్రావు, జిల్లా నాయకులు సాయిబాబా, గాజుల మహేందర్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేయాలి

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామ పరిధిలోని బుడిగ జంగాల కాలనీకి చెందిన కడవంచి సాయమ్మ, గంగమ్మ, పర్వతం లక్ష్మమ్మ ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలి దగ్ధమైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు వెంటనే మంజూరు చేయాలని సిపిఐ(ఎం) జిల్లా కమిటి సభ్యులు వీరబోయిన రవి ప్రభుత్వాన్ని కోరారు. బాధిత కుటుంబాలను గురువారం ఆయన పరామర్శించి మాట్లాడుతూ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకొని పక్కా గృహాలు నిర్మించాలని, వారి ఇండ్లలో ఉన్న బంగారం, వస్తువులు, దుస్తులు, బియ్యం పూర్తిగా మంటల్లో దగ్ధమైన కుటుంబానికి తక్షణమే వారి జీవనం గడవడం కోసం ప్రభుత్వం తక్షణ సహాయం వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. వారి కుటుంబాలకు 20లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పర్వతం నాగమ్మ, మల్లయ్య, నాగయ్య, రాములు, సోములు పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ

# 100 వసంతాల ఉత్సవాలు జయప్రదం చేయాలి

## సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్



చిలుకూరు, మేజర్‌న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ 26 డిసెంబర్2025 నాటికి 100వ సంవత్సరం లోకి అడుగు పెడుతున్న సందర్భంగా 30 డిసెంబర్ 2024 నల్లగొండ ఎన్‌జి కాలేజీ గ్రౌండ్‌లో జరుగు భారత కమ్యూనిస్టు పార్టీ వంద వసంతాల ఉత్సవాల ను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన మాజీ సర్పంచ్ పుట్టపాక శ్రీనివాస్ ఐదవ వర్థంతి కార్యక్రమానికి హాజరైన ఆయన శ్రీను చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వంద సంవత్సరాల ఉద్యమ పార్టీగా సీపీఐ ఖ్యాతి పొందిందని అన్నారు. స్వాతంత్ర్యం కొరకు జరిగిన పోరాటంలో ఆనాడే అనేక మంది ఉరికంబాలు ఎక్కి ప్రాణ త్యాగాలు చేసిన వీరచరిత్ర గలది భారత కమ్యూనిస్టు పార్టీ అని ఆయన గుర్తు చేశారు. అనంతరం వసంత ఉత్సవాల కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ కార్యదర్శులు షేక్ సాహెబ్ అలీ, చిలువేరు ఆంజనేయులు, నాయకులు పిల్లుట్ల కనకయ్య, కస్తూరి సైదులు, సిరాపురపు శ్రీను, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, జానీ, తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల నాయకులు ఇస్లావత్ నరసింహ ఉన్నారు. ఈరోజు పాలెం తండా గ్రామపంచాయతీలోని గుండ్యనాయక్ తండాలో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఇరుముడి కట్టుకొని హనుమాన్ స్వాములు మద్దిమడుకు వెళ్లారు. ఈ పూజా కార్యక్రమంలో నేనావత్ భీమానాయక్, ఇస్లావత్ శ్రీరాములు, ఇస్లావత్ నరసింహ తదితరులు ఉన్నారు.

# గ్రామపంచాయతీ ఎలక్షన్ల పై అఖిలపక్ష సమావేశం

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలంలోని 33 గ్రామపంచాయతీలలోని 270 పోలింగ్ స్టేషన్‌లో జరిగేటటువంటి గ్రామపంచాయతీ ఎలక్షన్ల గురించి అఖిలపక్ష సమావేశం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఎంపీడీవో సుజాత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగభూషణం, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్, మండల్ ఆఫీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు. 33 గ్రామపంచాయతీలు, మొత్తం పోలింగ్ స్టేషన్లు 270, మొత్తం ఓటర్లు.41276.

# దేవుడికి పెట్టిన దీపం అంటుకొని ఇల్లు దగ్ధం

## ఫర్నిచర్ ఇంటి సామాన్లతో సహా పూర్తిగా కాలిపోయిన ఇల్లు

## సుమారు 20 లక్షల వరకు నష్టం

## ఇంట్లో ఎవరూ లేకపోవడంతో తప్పిన ప్రాణ నష్టం



ఇంటి లోపల పూర్తిగా దగ్ధమైన దృశ్యం



మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది.

కోదాడ, మేజర్‌న్యూస్ : దేవుడికి పెట్టిన దీపం ప్రమాదవశత్తు ఇంట్లోని వస్తువులకు అంటుకొని ఇల్లు మొత్తం దగ్ధమైన గురువారం కోదాడ పట్టణంలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే కోదాడ పట్టణంలోని రెడ్డి చిల్లి రెస్టారెంట్ వెనక భాగంలో మున్సిపాలిటీ వాటర్ ట్యాంక్ సమీపాన ఇల్లు కట్టుకొని ఉంటున్న తొగరు సైదులు సూర్యాపేట శ్రీ రామ్ ఫైనాన్స్‌లో మేనేజర్‌గా పని చేస్తున్నాడు. అతని భార్య శ్రీలత ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తుంది. కాగా సైదులు స్వామి మాల వేసుకుని గురువారం ఇరుములకుకుటుంబంతో కలిసి సూర్యాపేట వెళ్లారు. ఆ క్రమంలో రోజు మాదిరిగానే పూజలు చేసి స్వామివారికి దీపం పెట్టి వెళ్లినట్లు తెలిపారు. ఆ తర్వాత ఆ దీపం దేనికి అంటుకొని ఎలా వ్యాపించాయో ఉదయం 10 గంటల సమయంలో పొగలు వస్తుండడంతో గమనించిన చుట్టుపక్కల వారు కేకలు వేయడంతో వెంటనే స్థానికులు ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. ఈలోగా స్థానికులు తలుపులు పగలగొట్టి ఫైర్ సిబ్బంది సహకారంతో మంటలను ఆర్పివేశారు. కాగా అప్పటికే ఇంట్లోని ఒక బెడ్ రూమ్ తప్ప మొత్తం పూర్తిగా దగ్ధం అయిపోయింది. ఈ లోగా విషయం తెలుసుకున్న ఇంటి యజమానురాలు హుటాహుటిన స్యూరాపేట నుండి వచ్చారు. సుమారు 20 లక్షలకు పైగానే నష్టం జరిగినట్టు తెలిపారు.

# శుభకార్యంలో పాల్గొన్న మంత్రి ఉత్తమ్, త్రిపుర మాజీ సీఎం

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడలో గురువారం జరిగిన శుభకార్యంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, త్రిపుర మాజీ సీఎం ప్రస్తుత ఎంపీ బిప్లబ్ కుమార్ దేవ్, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు, ఎర్నేని వెంకటరత్నం బాబు, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు దావల్, నాయకులు పాల్గొన్నారు.



# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లె లక్ష్యంగా పనిచేయాలి

## బిజేపి మండల అధ్యక్షుడు పెంబల్ల జానయ్య



మునుగోడు. మేజర్ న్యూస్ః రాబోయ్యె స్థానిక సంస్థల ఎన్నికల్లె లక్ష్యంగా పనిచేయాలి అని మునుగోడు బిజే పి మండల అధ్యక్షుడు పెంబల్ల జానయ్య అన్నారు. గురువారం మండలంలోని పలివెల గుండ్లోరిగూడెం గ్రామాలలో శక్తి కేంద్రం ఇచ్చార్జి పులకరం సైదులు, బొల్గురి కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బూతు కమిటీ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బిజేపి కార్యకర్త క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని అందుకు కంకణబద్దులై పనిచేయాలన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సూచించారు. అనంతరం బూతు కమిటీ అధ్యక్షులు గామార్త నవీన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి బోడిగె అశోక్ గౌడ్, బిజేపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు చోల్లెటి బ్రహ్మ చారి. దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య, దళిత మోర్చా మండల ఉపాధ్యక్షులు పెరమళ్ళ రాము, లోడె నర్సింహ్మా, పంతంగి గోపాల్, వెంకన్న, జిట్ల అనిల్, తదితరులు పాల్గోన్నారు.

# సీని నటుడు మోహన్ బాబు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



సంస్థాన్ నారాయణపురం (మేజర్ న్యూస్)ః- వార్తల కవరేజీ కోసం కవరేజ్‌కి వెళ్ళిన మీడియా ప్రతినిధులపై అకారణంగా దాడి చేసి గాయపరిచి నోటికొచ్చినట్లు అసభ్యకరంగా మాట్లాడిన సీని నటుడు మంచు మోహన్ బాబు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నారాయణపురం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం జర్నలిస్టులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి మోహన్ బాబుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. గాయపడినజర్నలిస్టులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొండ శ్రీకాంత్, కొండ శ్రీను, పాలకూర్ల యాదయ్య, పందుల నర్సింహ్మా, ఎస్‌కే పాషా, చిలువేరు అంజయ్య, చిలువేరు సంజీవ, ఉప్పల వెంకటేషం, కలకొండ సంజీవ, చిలువేరు విరేశం, గంగాపురం సాయి, బాకారం నాగార్జున్, చిలువేరు రమేష్, తదితరులు పాల్గోన్నారు.

# ఆర్థిక సాయం అందజేత

సంస్థాన్ నారాయణపురం (మేజర్ న్యూస్)ః- సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని సీత్యా తండాకు చెందిన వాంకుగోదు కిషన్ అనారోగ్యంతో గురువారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రేస్ పార్టీ డిసిసి జిల్లా కార్యరద్శి ముందగుల నర్సింహ్మా, మాజీ ఎంపీపీ వాంకుడోతు బుజ్జి రూ 10000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలకు ఎలాంటి ఆపదలో ఉన్న అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాంకుటోతు నాను, పాండు నాయక్ తదితరులు పాల్గోన్నారు



# యువత స్వయం కృషితో ఎదగాలి



సూర్యాపేట, మేజర్‌న్యూస్ ః యువత స్వయం కృషితో, వ్యాపార రంగంలో రాణించాలని సూర్యాపేట డిఎస్‌పి రవి అన్నారు. గురువారం పట్టణంలోని బ్లాసీ చౌరస్తాలో సుబ్బమ్మ పికిల్స్ సాంప్రదాయ పచ్చళ్ళు, పొడులు స్వచ్ఛమైన నెయ్యి విక్రయాల షోరూంను ఆయన ప్రారంభించి మాట్లాడారు. నల్లగొండకు చెందిన యువకులు నల్లగొండ పట్టణంలో వ్యాపారం ప్రారంభించి, తమ మూడవ బ్రాంచ్‌ను సూర్యాపేటలో ఏర్పాటు చేయడం పట్ల అభినందించారు. నిర్వాహకులు సింగపంగ శ్రవణ్, వంటెపాక రవి వర్మలు మాట్లాడుతూ తాము 2021లో నల్లగొండలో ప్రారంభించి, రెండవ బ్రాంచ్ నల్లగొండ, మూడవ బ్రాంచ్ సూర్యాపేట విద్యానగర్ నందు ప్రారంభించినట్లు చెప్పారు. తమ వద్ద నాణ్యమైన రోటి పచ్చళ్ళు, నెయ్యి, కారంపొడులు, కొబ్బరిపొడి, చిట్లపొడి, కరివేపాకు కారం, అప్పడాలు లభిస్తాయని వివరించారు. చికెన్, గోంగూర చికెన్, మటన్, గోంగూర మటన్, చేపలు, రొయ్యల పచ్చళ్లు తమ ప్రత్యేకత అన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి జిల్లా అధ్యక్షులు కారింగుల ఉపేందర్, పసునూరి దినేష్‌బాబు, విజయకృష్ణ, సందీప్, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా లక్ష్మి చెన్నకేశవ స్వామి మాస కళ్యాణం



సూర్యాపేట (రూరల్), మేజర్‌న్యూస్ ః మున్సిపాలిటి పరిధిలోని పిల్లలమర్రి లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో గురువారం ఉత్సమూర్తులకు అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో స్వామి అమ్మవార్లు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ చైర్మన్ గూకంటి రాజబాబు మాట్లాడుతూ ప్రతినెల వైభవంగా మాస కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 16 నుండి ధనుర్మాస వ్రత మహోత్సవాలు ఆలయంలో ఘనంగా జరుగుతాయని ప్రతి ఒక్కరు గోదాదేవి అమ్మవారు ఆనతిచ్చిన తిరుప్పావై పాశురాలను పటిస్తూ అనునిత్యం ఆధ్యాత్మికవాతావరణంలో దేవాలయ కార్యక్రమాల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి శుక్రవారం స్వామి వారికి విశేష పుష్పాలంకరణ సేవ, ప్రతి నెల ఏకాదశి పర్వదినాన శాంతి కళ్యాణం, రెండవ శనివారం సాయంత్రం ఏడు గంటలకు స్వామివారి సహస్ర దీపాలంకరణ సహిత ఊంజల సేవ, పర్వదినాలలో ఆలయంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సేవలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తరించాలని కోరారు. ఆలయ అర్చకులు రఘువరన్ ఆచార్యులు ఆధ్వర్యంలో జరిగిన కళ్యాణ మహోత్సవంలో ముడుంబై సారిక, గూగంటి స్వరూపారాణి, గవ్వ అహల్య, సువర్ణ, అంకం బిక్షం, మల్లీశ్వరి, జానకిరెడ్డి, విజయలక్ష్మి పాల్గొన్నారు.


# డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

చివ్వెంల, మేజర్‌న్యూస్ ః ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు సూర్యాపేట రూరల్ సిఐ, ఎస్సై మహేష్, ఎస్సై2 రత్నంలు గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గంజాయి, డ్రగ్స్, మత్తుమందులపై, సైబర్ నేరాలపైన పోలీసు కళాబృందంతో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నట్లు వివరించారు. ప్రతి గ్రామంలో, స్కూళ్ళు, కళాశాలల్లో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సైబర్ మోసగాళ్ళ వల్ల




మోసాలకు గురికావద్దని, బ్యాంక్ ఖాతా, ఎటిఎం కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలుపవద్దన్నారు. సైబర్ నేరాలపై 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్‌మీడియాలో బహిర్గతం చేయవద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపిలుగా పెట్టుకోవద్దని సూచించారు. మొబైల్ యాప్‌లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింక్‌లను క్లిక్ చెయవద్దని హెచ్చరించారు. గంజాయి, మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. అనంతరం పోలీసు కళాబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, పోలీస్ సిబ్బంది సుధాకర్, రవి, కళాబృందం సభ్యులు యల్లయ్య, గోపయ్య, గురులింగం, కృష్ణ, చారి, నాగార్జున, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పదేళ్లుగా కుంటుబడిన అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ఎమ్మెల్యే



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ నియోజకవర్గంలో పదేళ్లుగా బిఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో కుంటుబడిన అభివృద్ధిని ఏడాది కాలంలోనే పరుగులు పెట్టిస్తున్నాడని గుర్రంపోడు మండల సీనియర్ నాయకులు తగుల్ల యాదయ్య, అన్నారు. బుధవారం గుర్రంపోడు మండల కేం ద్రంలో ఆయన మాట్లాడుతూ పదేళ్లుగా బి ఆర్‌ఎస్ నాయకులు బాగుపడ్డారు తప్ప నియోజకవర్గానికి ఏ మాత్రం బాగు చేయలేదని ఆయన అన్నారు. ఎమ్మెల్యే గెలిచిన ఏడాది కాలంలోనే నియోజకవర్గం వ్యాప్తంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినారు. విద్య- వైద్య వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యం ఇస్తు ముందుకు పోతున్నారు. పాత రోడ్లను మరమ్మత్తులు చేస్తూ, నూతన రోడ్ల నిర్మాణం చేపడుతూ రాష్ట్రంలోనే నాగార్జునసాగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథకంలో ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి నడిపిస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు రాబోయే స్థానిక సంస్థల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.

# వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కుడుదుల నగేష్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన తన బాల్యమిత్రుడు బైరి రమేష్ గౌడ్ కూతురు ప్రణతి వివాహము ప్రశాంత్ గౌడ్‌తో కొలనుపాకలోని ఆర్‌ఆర్ గార్డెన్స్‌లో జరిగినది. ఈ వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కుడుదుల నగేష్ ఈ కార్యక్రమంలో కొనపాక మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, కొనపాక గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయేందర్ రెడ్డి, డాక్టర్ నాగేందర్ దూడల, రమేష్, బాధిని కాళిదాస్, కొల్లూరు మాజీ ఎంపీటీసీ కోటగిరి ఆంజనేయులు, రత్నాకర్ మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



మునుగోడు, మేజర్‌న్యూస్ : మంలడంలోని ఇప్పర్తి గ్రామానికి చెందిన నారగోని వెంకటయ్య ఇటీవల అనారోగ్యానికి గురి అయి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పోంది సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహాకరంతో మంజూరైన రూ 19000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఓబీసీ జిల్లా కాంగ్రేస్ కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్ గురువారం లబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉడుగుండ్ల సైదులు, పుల్కరం నర్సింహ్మా, తదితరులు పాల్గోన్నారు.

# గ్రామీణ క్రీడలను వెలికి తీసేందుకే సీఎం కప్ టోర్నమెంట్



బీబీనగర్,మేజర్,న్యూస్‌ః గ్రామీణ స్థాయిలో క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి పింగల్ రెడ్డి అన్నారు. ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తేదీ నుండి 12 వరకు జరిగిన మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానోత్సవం కార్యక్రమంలో గోళి పింగల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. గోళి పింగల్ రెడ్డి సహకారంతో రెండు రోజుల పాటు క్రీడాకారులకు భోజన వసతిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గోళి పింగల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరమేనని అన్నారు. గ్రామ స్థాయి నుండి రాష్ట్ర,జాతీయ స్థాయిల్లో క్రీడకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం సీఎం కప్ టోర్నమెంట్ నిర్వహిస్తోందని తెలిపారు. ఎంతో మంది క్రీడల ద్వారా మంచి ఉద్యోగ అవకాశాలు పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ గ డ్డం బాలకృష్ణ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,మండల కోఆప్షన్ మాజీ సభ్యులు ఎండి అక్బర్, పిఈటీలు, క్రీడాకారులకు,తదితరులు పాల్గొన్నారు.

# స్వాములవారి లింగోటం బిజెపి నూతన బూత్ కమిటి

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మండలంలొని స్వామివారి లింగోటం గ్రామంలొభారతియ జనత పార్టి బూత్ అధ్యక్షులు ఆద్వర్యంలో బూత్ సమవేశాన్ని బుదవారం నిర్వహించారు ,ఈ సమవేశానికి ముఖ్యఅతిదులుగామండల ప్రదాన కార్యదర్సి లగ్గోని పాండు ఓబిసి మోర్చా జిల్లాకార్యదర్సి రాధారపు సత్తయ్య విచ్చేసి వారు మట్లాడుతు భారతియ జనత పార్టి జాతీయ నాయకత్వం పిలుపు మేరకు నూతన బుత్ కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు ,కార్యకర్తల బలాన్ని ముందుకు సాగుతున్న పార్టి బిజెపి ని తెలిపారు,కేంద్రంలొని బిజెపి ఆద్వ ర్యంలో ఎన్డిఏ ప్రభుత్వం పనితీరును ప్రజల ముందు తలచాల్సిన బాద్యత ప్రతి కార్యకర్తకు ఉందని అన్నారు,అనంతరం స్వామివారి లింగోటం బూత్ నేంబర్15, 16, 17 కమిటిలను ఎన్నుకున్నారు,నూతన కమిటి అధ్యక్షులుగా బాతరాజు ఇస్తారికేశెట్టి శ్రినివాస్,చేగురు లింగస్వామి ఏకగ్రివంగా ఎన్నుకున్నారు,ఈ కార్యక్రమంలో జహంగీర్,లొడేబిక్షమం,వేంకటేష్,కేశెట్టి సతీష్, బాతరాజు కృష్ణ తదితరులు నాయకులు పాల్గొన్నారు,

# మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : కోదాడ, హుజూర్‌నగర్ డివిజన్ స్థాయిలో బు'దవారం కోదాడ ాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గణితశాస్త్ర డివిజన్ స్థాయి టాలెంట్ టెస్ట్‌లో పట్టణంలోని ాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని అయిన ఐల మౌనిక ద్వితీయ స్థానం సా'దించినట్లు పాఠశాల హెచ్‌ఎం జయప్రద గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ద్వితీయ స్థానం పొందిన మౌనికకు సర్టిఫికెట్, మెమోంటో, రూ. 500ల నగదు బహుమతి అంద చేయడం జరిగింది. గణిశాస్త్ర టాలెంట్ టెస్ట్‌లో ద్వితీయ స్థానం పొందిన మౌనికను పాఠశాల హెచ్‌ఎం జయప్రద,ఉపా'ద్యాయులు అభినందించారు. కాగా గతంలో మౌనిక మండల స్థాయిలో సైన్స్ టాలెంట్ టెస్ట్‌ల ,గణిత టాలెంట్ టెస్ట్‌లో ప్రథమ బహుమతి పొంది డివిజన్‌కు ఎంపిక కావడం జరిగింది.

# ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : జిల్లా ఎన్నికల సహాయ అ'దికారి, ఎంపిడివో సోమ సుందర్‌రెడ్డి ఆ'ద్వర్యంలో గురువారం మండల పరిషత్ కార్యాలయంలో వివి'ద రాజకీయ పార్టీల నాయకులతో పోలింగ్ కేంద్రాల ముసాయిదా, ఓటర్ల జాబితాపై మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 19 గ్రామపంచాయతీలలో ఉన్న మొత్తం 22,315 మంది ఓటర్లలో 10823 మంది పురుషులు, 11492 మంది మహిళా ఓటర్లు ఉన్నారన్నారు. మండలంలో 168 మంది పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపివో హరిసింగ్, వివి'ద రాజకీయ పార్టీల నాయకులు రామకష్ణ, రవీందర్, సోమయ్య, రామ్మూర్తి, అ'దికారులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్‌లో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను గురువారం నిర్వహించారు. మండల స్థాయి కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ ఆటల పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు ఈనెల జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా స్థాయి 16 సీఎం కప్ క్రీడా పోటీల్లో పాల్గొంటారని ఎంపీడీవో శైలజ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామస్థాయి యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి వారిని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు గా తీర్చిదిద్దాలని ప్రభుత్వం ఈ పోటీలు నిర్వహిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో, ఎస్సై మధు, ఎంఈవో యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అయ్యప్ప, శివ స్వాముల ఇరుముడి మహోత్సవం





నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంతో పాటు, మండల పరిధిలోని ఎర్రప హాడ్ గ్రామంలో అయ్యప్ప, శివ మాలధారణ స్వాములు మండల కాలం దీక్షను పూర్తి చేసుకుని ఇరుముడి కట్టుకొని అయ్యప్ప స్వాములు శబరిమల యాత్ర, శివ స్వాములు శ్రీశైలం యాత్రకు గురువారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆలయాలలో స్వామివారాలకు ప్రత్యేక పూజలు గణపతి హోమం నిర్వహించి, ఇరుముడులు కట్టుకొని యాత్రకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు కాముని సత్యనారాయణ,తీగల శ్రీనివాసరెడ్డి,కాముని కిరణ్, బొడ్డుపల్లి అంజయ్య, ముత్యం ప్రసాద్, మారగాని రమేష్, బొడ్డుపల్లి ఉదయ్,బాణాల శివ, కళ్లెం మధు, నాగం సుధీర్,నార గాని యాకస్వామి,రాజేష్,శిరం శెట్టి యాకస్వామి, జలగం వెంకటేశ్వర్లు,పసుల రవి యాదవ్, కొండ్ర లింగారెడ్డి, అనంతుల వెంకటేశ్వర్లు, అనంతుల సోమయ్య, సతీష్, గడ్డం గణేష్, లింగాల శ్రీకాంత్, మెంచు వెంకన్న స్వామి, భక్త ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మోహన్ బాబు పై చర్యలు తీసుకోవాలి

## టీజేయు జిల్లా ఉపాధ్యక్షులు యూసుఫ్



రాజపేట,మేజర్,న్యూస్‌ః జర్నలిస్టులపై దాడి చేసిన సినీ నటుడు మోహన్ బాబు,అతని అనుచరులపై చర్యలు తీసుకోవాలని టీజేయు జిల్లా ఉపాధ్యక్షులు యూసుఫ్ డిమాండ్ చేశారు. గురువారం రాజపేట మండలకేంద్రంలోని రహదారి బంగ్లలో ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కవరేజ్‌కి వెళ్లిన టీవీ9 జర్నలిస్టు,కెమెరామెన్‌లపై దాడి చేసిన మోహన్ బాబు,అతని అనుచరులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. లేని పక్షంలో టీజేయు ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీజేయు మండల అధ్యక్షులు భూపతి శ్రీను,ఉపాధ్యక్షులు పెంట సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి మీస వెంక టేశం,కోశాధికారి తిరునహరి నరేష్,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

### నేడు హుజూర్‌నగర్ నియోజకవర్గంలో

## మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పర్యటన



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : నేడు హుజూర్‌నగర్ నియోజకవర్గంలో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పర్యటించ నున్నట్లు మంత్రి క్యాంపు కార్యాలయ వర్గాల వారు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పర్యటనలో భాగంగా మంత్రి ఉత్తమ్ నియోజకవర్గంలోని మల్లారెడ్డి గూడెం గ్రామం నుండి రామాపురం,రేవూరు వరకు రూ. 20 కోట్లతో ఆర్‌అండ్‌బి డబుల్ రోడ్డు,మఠంపల్లి మండలంలోని చౌటపల్లి నుండి మేళ్లచెర్వుకు వరకు చేపట్టే రూ. 10 కోట్లతో చేపట్టే ఆర్‌అండ్‌బి డబుల్ రోడ్డు, హుజూర్‌నగర్ మండలంలోని లింగగిరి నుండి కల్మల్‌చెర్వు వరకు చేపట్టే ఆర్‌అండ్‌బి డబుల్‌రోడ్డు, అమరవరం నుండి అలింగాపురం వరకు రూ. 23 కోట్లతో చేపట్టే డబుల్‌రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన గోళి నరేందర్ రెడ్డి




బీబీనగర్,మేజర్,న్యూస్ః బీబీనగర్ పట్టణకేంద్రానికి చెందిన మంద పెద్ద యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. గురువారం మాజీ ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బంటు నరసింహ,పిట్టల శ్రీనివాస్ ఎర్రోళ్ల వెంకటేష్,సార నర్సింహ,పొన్నాల రామయ్య,గంగదేవి కృష్ణ,కుశంగల రాములు ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### 35వ సౌత్ జోన్ నేషనల్ అథ్లెటిక్స్‌లో

## సిల్వర్ మెడల్ సాధించిన ఎర్రపహాడ్ అథ్లెట్ శీలం గోపి

నూతనకల్, మేజర్‌న్యూస్ : ఒరిస్సాలో నిర్వహించిన 35వ సౌత్ జోన్ నేషనల్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీల్లో మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన శీలం గోపి అండర్ 20 బాలుర 400 మీటర్ల పరుగు పందెంలో సిల్వర్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన గోపి స్నేహితులు,గ్రామస్తులు, బంధువులు,గురువులు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్రామంలో స్వీట్లు పంపిణీ చేసి పరుగు పందెంలో గోపి ఆట తీరును కొనియాడారు. కాగా గోపి ఆల్ ఇండియా యూనివర్సిటీ లెవెల్‌లో సెలెక్ట్ అయినట్లు వారు తెలిపారు. గోపి నేషనల్ లెవెల్స్‌లో, ఆల్ ఇండియా లెవెల్స్ లోనే కాకుండా ప్రపంచ స్థాయిలో కూడా గొప్ప అథ్లెటిక్‌గా పేరు ప్రఖ్యాతలు గడించాలని వారు కోరారు. గోపికి చిన్నప్పటినుండి ఆటలంటే మక్కువ ఎక్కువని, ఆ మక్కువతోనే పట్టుదలతో అకుంఠిత దీక్ష చేసి క్రీడారంగంలో రాణిస్తూ నేడు అథ్లెటిక్‌గా రాణిస్తున్నాడని తనతో కలిసి చదువుకున్న స్నేహితులు, క్రీడాకారులు తెలిపారు.





# స్వర్ణగిరిలో శ్రీ వేంకటేశ్వర స్వామివారికి తిరుప్పావడ సేవ



భువనగిరి, మేజర్‌న్యూస్ : అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ఠ దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో అలంకరించి అనంతనామధేయుడైన శ్రీ స్వామివారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వర్ణగిరి క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రతి గురువారం తిరుప్పావడ సేవ జరుగుతుంది. సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండడం కోసం శ్రీ స్వామి వారికి 450 కిలోల అన్నప్రసాదాన్ని, పులిహోర, లడ్డు, వడ తదితర పిండి వంటలను నివేదన చేసి అర్చక స్వాములు వేదోక్తముగా అర్చించి కర్పూరమంగళ హారతులు సమర్పించారు. ఉదయం 10:30 లకు ఆదిమధ్యాంతరహితుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మనిమయ శోభిత వజ్రాభరణాలతో మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు3400మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30ని.లకు చతుర్దశ భువనాధీశుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవిందనామస్మరణలతో, భక్తిగీతాలాపనలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను వైభవంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు సహస్ర దీపాలంకరణ మండపంలో దేదిప్యమానంగా వెలుగుతున్న సహస్ర దీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశులైనారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# ఎరుకల హేమేందర్ గౌడ్‌కు రాజకీయ బిక్ష పెట్టిందే గొంగిడి దంపతులు




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్ పర్సన్ ఎరుకల సుధా ఆమె భర్త ఎరుకల హేమేందర్ గౌడ్‌కు రాజకీయ బిక్ష పెట్టిందే ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి దంపతులు అని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, మాజీ జెడ్పిటిసి తోటకూరి అనురాధ బీరయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, సీనియర్ నాయకులు మిట్ట వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి ఆరె శ్రీధర్ గౌడ్ లు అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పదేళ్లలో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి దంపతులు ఎక్కడ అవినీతికి పాల్పడలేదని, నిరంతరం ప్రజాసేవ కోసమే పని చేశారన్నారు. కానీ మున్సిపల్ చైర్ పర్సన్ సుధా భర్త హేమేందర్ గౌడ్ తనకున్న అధికారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు. పందుల పేరు, కోతుల పేరు చెప్పుకొని హేమేందర్ గౌడ్ మున్సిపల్ లో లక్షల రూపాయల బిల్లును స్వాహా చేశారని తెలిపారు. బడుగు బలహీనవర్గాలకు చెందిన సుధా హేమేందర్ ను యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్‌గా గొంగిడి దంపతులు చేస్తే వాళ్ళనే విమర్శించడం తగదన్నారు. తల్లిదండ్రులుగా భావించి అన్నం పెట్టిన గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి లకే సున్నం పెట్టిన చరిత్ర ఎరుకల హేమేందర్ కు దక్కిందన్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కానుగు బాలరాజు, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మాజీ ఉపసర్పంచ్ గుండ్లపల్లి భరత్ లు గొంగిడి దంపతులను విమర్శించే ముందు తమ స్థాయి ఏమిటో గుర్తు పెట్టు కోవాలన్నారు. ఆలేరు అభివృద్ధి పై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తే వ్యక్తి గతంగా విమర్శించడం వాళ్ళ విజ్ఞతకు వదిలేస్తామన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ కాటంరాజు, కౌన్సిలర్లు బూడిద సురేందర్, ఆవుల మమత సాయి, మాజీ సర్పంచ్ తోటకూరి బీరయ్య, మాజీ పట్టణ అధ్యక్షులు వాసం రమేష్, పట్టణ కార్యదర్శి శిఖ శ్రీనివాస్, చిత్తర్ల బాలయ్య, బండ రామస్వామి, బరిగే జానీ, గ్యాదపాక క్రాంతి, దండబోయిన వీరేష్, బండి వాసు, గునగంటి బాబురావు, కాంటేకార్ పవన్, పాండవుల భాస్కర్, షేక్ దావూద్, నజీర్ తదితరులున్నారు.